గదా ! .........” అన్నపద్యం జ్ఞాపకం లేదు కామోలు. ఇంతకీ దేవుళ్ళని వెక్కిరిస్తే చాలా చిక్కులు వస్తాయని చెప్పు ! నా ఒక్కరూపే అలా ఉందా ! ఏం విష్ణుమూర్తి అనేక మృగాదిఅవతారా లెత్తలే ! రూపులో ఏముంది! కాని మీలోకంలో అలా వెక్కిరించటం సహజమే ! మీలో మీకే తగాదాలు ! ఎవడైనా నల్లమొహం కనబడితే ' బ్లాక్ అండ్ కో ” అని టైటిల్ ! ఎంతసేపూ తెల్లచర్మం గలవారే సుగుణవంతులని భ్రమిస్తారు ! చాలా పొరపాటు మనుష్యుల్లాఉన్నారు ! ఎక్కిన కొమ్మ నరికినట్లు వుంది మీవ్యాపారాలు !! ఇంతకీ నాబాధేదో నాది!”

నేను:—మీరు ఆఖరున శెలవిచ్చింది నిజమేనండీ ! లోకంలో ఎవరిబాధ వారిదే !”

వినా:—‘ఎవరిబాధ వారిదే అయినా, దేవుని requests carry out చెయ్యాలా ! లేకపోతే అన్నికార్యాలు ధ్వంసాలేకదా ! కనుక మరచిపోకుండా యిమారు చవితికేనా నన్ను సంతృప్తి పరచండి ! కిల్లీ, సిగరెట్లు, బ్రాందీ లోకం విడచి, జ్ఞాననేత్రం విప్పండి !

నేను:—“ చిత్తం ”

వినా:—“ మరోసంగతి. ఈచంద్రుడు నాకు దిష్టిపెట్టేశాడు. అంచేత నాకట్టే యేదిపడదని తెలుస్తా. అయినా కనీసం అయిదుకుంచాల ఉండ్రాళ్లు, 5 జల్లెళ్ళ జిల్లేడుకాయలు, అరుబిందెల పరమాన్నం నైవేద్యం చేయిస్తే మంచిదనుకుంటా ! ఎందుకా ఆశ్చర్యమూ, భయమూ ! తినలేనేమో అనా ! మరేం ఫరవాలేదు! ! ఇదే నారిక్వెస్టు. నీవుచాలా భక్తుడవు. నామాట పాటించాలి. తెలిసిందా! జాగ్రత్తగా నోటుచేసి, Advertise చెయ్యి ! మరచిపోకు ! ఏమైనాపరాకుపడ్డావా అంటే నాపని పస్తేనుమా ! మంచివేళకే వచ్చావు ! అరుగో మానాన్నగారొస్తున్నారు. పన్నెండయింది. లే ! ”

నేను:—అయ్యా ! వెంటనే దీన్ని ప్రకటిస్తా! మరేం ఫరవాలే ! మీరేం భయపడకండి” అని నచ్చజెప్పి విఘ్నేశ్వరుని విమానం మీంచి విశాఖపట్నంబీచి కొచ్చాకాను. చెప్పటం మరచా తాతగా రంతకుముందే వెళ్ళారట బ్రహ్మలోకం.

..................................................

ఆకలేస్తున్నాది. గబగబా కోమల విలాస్ (Komala vilas) లో దూరి ఫండాగాకీటేసి అక్కడ ఓగంట రెస్టుతీసుకున్నాను. రెండయింది కాఫీతాగి సిగరెట్టు ముట్టించుకోటానికి జేబులోచేయి పెట్టేసరికి వినాయకుని రిక్వెస్టును describe చేసిన గ్రంథం కనుపించింది. ఈరిక్వెస్టు (భోజనం) ఆడాళ్లు తీర్చాలిసిందే నని, నేర్పయిన నెరజాణ కు నెట్టేశా గ్రంధాన్ని పోస్టుద్వారా.

ఏమండోయ్ ! వినాయకుని రిక్వెస్టు [illegible]య్యకండి ! నెఅజాణ నేర్పు గమనించండి! నాకు శెలవిప్పించండి ! చంకలు గుద్దుతూ చదువండి! శెలవ్ ! ఓం, ఓం !!!.

—నడిమింటి గుంపస్వామి.

---

## మోహిని.

మోహిని, కాలేజీనుంచి వచ్చి మేడమీదకు వెళ్ళి ఒక డ్రాయింగు పుస్తకము, రబ్బరుముక్క ఒక పెనసలు తీసుకుని కుర్చీలో కూర్చుని డ్రాయరుమీద డ్రాయింగుపుస్తకము పెట్టి ఒకచిత్రం గీస్తూ, దృష్టిదానిమీద ప్రసరింపజేయుచు, మధ్యమధ్య రబ్బరుపెట్టి చెరుపుతోంది. స్త్రీకిసహజంగా వుండే సుకుమారత, కండ్లలో ఏదో అర్థంగాని తేజస్సు, బంగారు దేహచ్ఛాయ విశాలమైన వక్షస్థలం, తీర్చిన ముక్కు ఏమని వర్ణించను ఆచెలిని ? ఆమెకాలములోపోతనామాత్యుడు గనుక వుండేఎట్లు వర్ణించే వాడో ! ఆమెను వర్ణించ వేయినోరులు గల యాదిశేషుడైనా అలవిగాదు. కోమల హృదయం. సుగుణవతి ఇంటరు చదువుతోంది. అగరిలో అత్తరు, పన్నీరువాసనలు ఘుమ, ఘుమ,

లాడుచుండెను. ఆమె కురులు నల్లని పట్టుకుచ్చులవలె యుండి వాయుస్పర్శచే పాపటిగీతమీద పడుచుండెను.




పంకజరావు మెల్లగా నడుస్తూ గదిలోకి వచ్చాడు. మోహిని అతనిని జూడలేదు. అతను ఆమె కూర్చునియున్న కుర్చీ వెనకవైపున నిలబడినాడు. ఆమె గీయుచున్న చిత్రిమును కన్నార్పకుండా జూస్తున్నాడు. ఆచిత్రిమునకు రంగు వేయుటకై రంగులు తెచ్చుట కొఱకు లేవబోయింది. పంకజం కౌగిటిలో చిక్కిపోయింది. గులాబిసదృశం బగు ఆమెబుగ్గలమీద ముద్దులవర్షం కురిపించాడు. అతని సుందరతర దళ ముఖసరోరుహం మీద ఒక క్రీగంటి చూపుని సరించి. అప్రయత్నంగా అతని హస్తమొకటి ఆమె వక్షస్థలమలంకరించింది. కొంతసేపు ఆనందతరంగ డోలికలను నూగారిలూగేరు. అదే మానవజీవితంలో అపరిమితా నంద సమయం. ఈఆనందం కోసమే అనేకమంది అనేక అవస్థలు

పడతారు. “ ఏం! మోహినీ ? ఈచిత్రమెవరిది. అన్నాడు గద్గద స్వరంతో.

“ ...............

“ నామీద నీకు నిష్కళంక మైన ప్రేమయున్న మాటవా స్తవమే.

“ ఆ! ” అని విద్యుల్లతా సదృశాంగియగు మోహిని తన సౌందర్య కాంతిని వెదజల్లుచు క్రిందకు దిగి వెళ్ళింది. పంకజం ఆమెచే గీయబడిన చిత్రమును జూచి సంతోషించి వెళ్ళిపోయాడు.

“ చూచితివా పంకజం ” ఆచిత్రమునకు ఫ్రేముకట్టించినాను.

“ సరేగాని నేను ఒకచిత్రంగీసితిని ” అని పంకజం ఒకచిత్రము మోహిని కిచ్చాడు.

“ అమ్మ ఒక్కరూ ! నీవునన్ను కౌగలించు కొన్నట్లుగా ఎన్లార్జిజేశావు ఎవరయినా జూచినయెడల యేమనుకుందురు ” అని ఆచిత్రమును బీర్వాలో పెట్టి తాళం వేసింది.

మోహిని గోపాలరావుగారి కుమార్తె సుమారు పదిహేడు సంవత్సరము లుంటాయి కజ్జలరేఖాంకితములైన దీర్ఘ నేత్రములు, ముద్దులొలికే నోరు, చెంపకు చారెడు కండ్లు, మధురము లొలికే పెదవులు, సుందరమగు నడుము, ఇందుమండలము లాంటి ముఖము, నిమ్మపండులాంటి శరీరచ్ఛాయ ఆమె అందమును చాటుచున్నవి. వివాహము కాలేదు. పంకజరావు ఆమె క్లాసుమేటు. వారిద్దరు ఒక్కరిని ఒకరు ప్రేమించుకున్నారు. వారిప్రేమను అడ్డుపరచే వాళ్లు దుష్టులు ప్రతిదినము మోహనరావు ఆమెయింటికి వస్తూండేవాడు. ప్రేమమర్మము మనుసది యెరుగదు. క్రమక్రమేణా ఊరంతా పాకిపోయింది. “ అమ్మోయ్యజూచావటే దానితప్పిదియ్య పల్లకుగా వాడు వస్తాడట ” అని ఒక 70 ఏండ్ల ముసలమ్మ “ దీనికేమి మాయరోగం పుట్టిందే ! పండులాటికంకం పాడుచేస్తున్నది ” అని ఒకావిడ “ నేను పుట్టేటప్పటికి దానితాత చచ్చిపోయాడు. నెను ఏఱుగను కాని ఆయన విద్వాంసుడట. ఎనభైరెండు పన్నాలు వేదం కంఠంతో ఒప్పగించేవాడట. ఇలాంటాళ్ళు పుడితే పితృదేవతలు నరకంలో పడతారట ” అని ఒకావిడ. “ తల్లితండ్రులు ఎలా వూరుకున్నా రమ్మా. కాకపోయినా పదిహేడేండ్లు పెరిగిన పిల్ల పెళ్ళిచేయక పోవుట మేంటి ? నేను పదిహేడేండ్లకు ముగ్గురు పిల్లలను కన్నాను “అని ఒకావిడ. “అమ్మోయ్య నరసమ్మా ! ఆదేమినిన్నావు నిన్నసాయంకాలము పంకజాలుడాన్ని ముద్దుపెట్టుకోటం మాఅబ్బాయి చూచాడట ఆదేమిటే అమ్మా అని మొత్తుకోటం మొదలుపెట్టాడు” అని సోమిదేవమ్మగారు. ” ఆ! ఇప్పటి కాలపు వాళ్ళందరు వాళ్లఇష్టప్రకారం......కొన్నాళ్ళు చాటుగా దాగి తరువాతవివాహంజేసుకుంటున్నారు ” అని ఒకావిడ “ మొన్న మాఅబ్బాయి అమెరికాలో స్వయంవర విధానంగావివాహం జరుగుతుందని చెప్పాడు” అని ఒక ముసలమ్మ ఇలాఅమ్మలక్కలందరు అనుకోటం మొదలెట్టారు సాధారణంగా ప్రతిగ్రామంలో ఇలాటి సంఘాలు తప్పకుండా వుంటాయి. ఈసంఘంలో ఎక్కువగా ముసలి వితంతువు లుంటారు. పురాణాల దగ్గర కూడాయి గోలే చెప్పుకుంటున్నారు. పుణ్యానికి వెళ్ళి పాపం సంపాదించుకుంటున్నారు ఈఅపవాదులన్నియు గోపాలరావు పడలేక మోహినికి సంబంధం కుదుర్చుకొటకు దేశాలం బడి బయల్దేరాడు. మోహినికి యీసంగతి తెలిసింది. కాని యేమిచేయగలదు ? తల్లియగు సుబ్బమ్మగారితో నేను పంకజరావునే వివాహమాడెదను ” అని సిగ్గుతో చెప్పింది, కాని సుబ్బమ్మ ఆమె మాటలను పెడచెవిని బెట్టింది. ఆదినము ఆదివారము. సెలవురోజు. మోహిని గదిలో కుర్చీమీద కూర్చొని మొహము మీద చీరను కప్పి భోరుమని వెక్కి వెక్కి ఏడ్చుచుండెను. ఆమెకు అప్పుడు ప్రపంచకములో యుండే సర్వభోగములు తుచ్ఛము లనుపించినవి. “ పుట్టుట గిట్టుటకొఱకే ” అను సామెత జ్ఞాపకమున కొచ్చింది. కొంత సేపు అలాఏడ్చి కొంచెం ఒరిగింది. కుర్చీ దఢేలుమని క్రింద పడింది. మోహిని శిరము గోడకు కొట్టుకుంది. వుందు పడ్డది. కళ్ళు మూసుకుపోయినవి. కాని ఆమెనోట్లోనుంచి “ పంక ” అనువాక్యముమాత్రం తడబడుతూ స్మరించలేక స్మరించుచున్నది. తలుపు చప్పుడైంది. పంకజం లోపలికొచ్చాడు. నిశ్చేష్టుడయ్యాడు. ఆమెను జూచేటప్పటికి ఆనికికూడా నోటమాటరాలేదు, కళ్ళుమూసుకుపోయినవి. మూర్ఛిల్లాడు. అదో విచిత్ర దృశ్యం.............

కొంతసేపటికి మోహినిలేచింది. పంకజరావును జూచింది. “ పంకజం ” “ పంకజం ” పిలిచింది. పలుకలేదు. కొంత సేపు శైత్యోపచారముచేసింది పంకజంలేచి నిలువబడ్డాడు. మోహినివంక ఒకతీవ్రమైన జాలిచూపుచూచాడు. ఆచూపుకు సమాధానంగా ఒకవిచార గ్రస్తమైన చూపుచూచింది. ఆచూపులు 10 నిమిషములు అలాగేనిలబడ్డవి. మోహినియొక్క చూపునుబట్టిఆమెవిచారంతెలుసుకున్నాడు పంకజం

కాని మోహిని అలనిలాలితచూపులకు కారణమేంటో తెలుసుకోలేకపోయింది ఆచూపులే చివటిచూపులు. మరల ఒకర్ని ఒకరు జూచుకొనలేరు. ఇట్టిసమయములో మోహిని తండ్రి గదిలోనికొచ్చాడు. ఆయనకు "గోరుచుట్టుపైరోకటిపోటు" అన్నట్లయింది, జరిగినసంగతంతా భార్యతో చెప్పాడు. ఆమె గదిలోనికొచ్చి పంకజమును తిట్టిపెట్టి తలుపువేసింది.

అది సాయంసమయము, సూర్యుడు పశ్చిమశైలశిఖరమునందధిరోహించియుండె బంగరువన్నె చందంబున సకల పదార్థములపై నీరెండ వ్యాపించి నూతనాలంకారమును దెచ్చెను. కుసుమితలతాంతములయ్యెలలూగుచుండెను, మోహిని పూలవనములో బైబిలు జూస్తూకూర్చున్నది. ఆమె తమ్ముడగు రాముడు ఓకలేఖదెచ్చియిచ్చాడు, అదీవిధంగా వుంది

నాప్రాణసమానమగు ఓమోహినీ!

నిన్ను నావిరోధియగు శంకరరావుకిచ్చివివాహముచెయ నిశ్చయించినారు నిన్ను వదలినతర్వాత యీమాయాప్రపంచంలో జీవించడం అనవసరం. కనుక నేను అరణ్యములకువెళ్లి తపస్సుచేసి ముందు జన్మకైనను నీవులభించునట్లుగా ఈశ్వరుడుని వరముగోరెదను. ఈమాత్రమునకేమాత్రము నీవు విచారపడవద్దు. దైవనిర్ణయము.

ఇట్లు పంకజరావు.

ఆమెకు తెలియకుండనే ఆమెచేతిలోని పుస్తకముక్రిందపడ్డది ఆమెకుడిప్రక్కనయున్న గులాబిచెట్టులోని పువ్వులన్నియు తమరెక్కలను ముడుచుకున్నాయి. ఆమె చెక్కిళ్ళమీదనుంచి రెండు వేడినిట్టూర్పులు జారాయి, ఆమె అంతరాత్మలో చలనంకలిగింది. ఆరోజున గదిలో కూర్చునియుండగా పంకజంయిచ్చిన ఫోటో ఒక్కమారు జూసుకుంది. "పంకజం, పంకజం, పోయావా" అని భోరుమంది.

ఒకశుభవారముగాడు మోహిని వివాహమైనది. కాపురమునకొచ్చినాలుగేండ్లయినది, వారిద్దతికీ నోటిమాటలు, కంటిచూపులులేవు. ఆమెకేమికావాలో ఆయనకు పట్టదు. ఆయనకేమికావాలో ఆమెకుపట్టదు. ఇద్దరు వేరువేరుగదిలో కాపురం. మోహినికి విహారములులేవు. వెంట్రుకలన్నియు జడలుకట్టుకుపోయినాయి. ఆమె హృదయమందు తనివిగ్రహము చిత్రితమై మరునివాడి శరంబులకు గురిచేయుచున్నది. అహా! కామమెంతనీచమైనది. "Love is blind" అన్నారు. ఒక ఇంగ్లీషు కవి నిజముగా క్రీమ్ గుడ్డిదే, టైఫాయిడ్ జ్వరముగాని మలేరియా జ్వరముగాని వచ్చినట్లయితే డబ్బుఖర్చుపెడితే వదలిపోతాయి. కానియీ Love రోగములాంటిదికాదు. కోరినకోరిక ఫలిస్తేగానియిది వదలదు. యీరోగమువచ్చిన స్త్రీకిగాని పురుషునికిగాని ముఖమున కళాకాంతులుండవు. మానవులలో వున్నయిందు కలతనే ప్రేమఅంటారు. ప్రేమగలస్త్రీలకొఱకై నానిప్రాణములయినను యిస్తారు యీరోగానికి వెనుక, ముందులేదు. అందుకనే Love is blind అన్నారు. ఇప్పుడు మోహిని స్థితి పైవిధంగావుంది.

అగ్రామంలో షైలీ అను మహమ్మదీయుడున్నాడు. తడు మోహిని పరిస్థితులుపూర్తిగా గ్రహించి యీక్రింది విధంగా ఒకలేఖవ్రాసి మోహినికి పంపాడు.

నాప్రియమైన మోహినీ!

నీప్రేమకు నేను మెచ్చియున్నాను. వారిజాక్షుల మనస్సులు చంచలములనినుడువురుగా. నీయెడల ఆవాక్యములు వట్టివి. నాకొఱకై నిన్ను అగ్నిసాక్షిగా వివాహమాడిన భర్తనుగూడా పరపురుషునిగా యెంచుచున్నావు. నేను దూరదేశముపనిపోయి యీరోజున యీగ్రామమునకొక్క రైల్వే స్టేషనుకుజేరుకున్నాను. కనుక రాత్రి పన్నెండు గంటలకు యిచటకురావలెను.

ఇట్లు
పంకజరావు.

మోహినిని ఇట్టి సమయములో నేను వర్ణించలేను. మోహినిపూర్వపు మోహిని అయింది అంటేచాలు. రాత్రి పన్నెండు గంటలయింది. యెవరితో చెప్పకుండా రైల్వే స్టేషనుకొళ్ళింది. షైలీ పంకజం మాదిరిగా వేషండాల్చాడు ఇద్దరు విశాఖపట్నంవెళ్ళారు. ఒక సత్రంలోదిగారు. షైలీ మోహిని కౌగిటిలో పడ్డాడు, ఆమె తృప్తితీరా ముద్దులుపెట్టుకుంది. కొంతసేపయినప్పటికి ఆమెకు అంతరాత్మ పంకజం వీడుకాదని చెప్పింది. వెంటనే ఒరలోయున్నకత్తితో పొడిచింది.

"వారిజాక్షులందు వైవాహికములందు
బ్రాణవిత్తమానభంగమందు జకిత
గోకులాగ్రజన్మరక్షణమందు బొం
కవచ్చునఘము బొందదధిప"

మోహిని ఒక పెద్దఅరణ్యములోనడచుచున్నది. వెళ్ళగా వెళ్ళగా కొంతకాలమునకు పంకజమునందు స్థలమునకు చేరుకుంది. అప్పుడే పంకజం తపస్సుచేయుట మొదలుపెట్టాడు. అతని మనస్సు యీమానవ ప్రపంచకములోలేదు మోహిని పంకజం పంకజం అనిపిలిచింది, ఆమాటలు అతని కర్ణములకు వినపడలేదు. ఎన్నోవిధముల బ్రతిమాలింది. లాభములేకపోయింది. " పంకజా " అని అతనికాళ్ళుపట్టుకోబోయింది. పంకజం యీమె యెవతో నన్ను తపోభంగము చేయుటకొచ్చింది అనిజవాబియ్యటమూ లేకాడు. చివరకు మోహిని వెక్కి వెక్కి ఏడ్చుచూ "ఆహా! నేను మోహిని! నేను మోహినిని! అని అన్నది. కండ్లు తెరిచాడు.

" ఏమిటే యీఅవతారం మోహినీ

జరిగినదంతా చెప్పింది ఇప్పుడైనా సుఖంగా కాలక్షేపం చేద్దాం రమ్మనికోరింది,

"మోహినీ! నీవు యిదివరకే పరస్త్రీవి అయినావు. ఏకోర్కైనను కోరుముగాని ఆకోరికమాత్రము కోరవద్దు కోరినా నేనుచేయను.

" పంకజం ! పంకజం ! నీకొఱకైనన్ను అగ్నిసాక్షిగా పెండ్లాడిన భర్తనుగూడా పరమపురుషునిగా దలంచితిని. ఇన్నిదినములనుంచి నీకొఱకై నిద్రాహారములు లేక నీ నామస్మరణమే జీవనోపాయముగా యెంచితిని.

" మోహినీ! నీవుపరస్త్రీవి. నీతోమాట్లాడుటకుకూడా నేను తగను. నీకోరిక నేను తీర్చినయెడల నన్ను దేవుడు శిక్షించును నన్ను క్షమించుము! నన్ను క్షమించుము.

" నీకొఱకై హత్యచేసితిని.

" అప్లైండులకు జేరితివి !చ్చిదానా ! Love is blind అను సామెత అనుభవపూర్వకంగానే [illegible]వుంటాదు నామీదయున్న ప్రేమవలనేకదా హత్యచేసితివి!

" అవును.

" నాముందునుంచి వెళ్ళుము. నీవు పరస్త్రీవి

" నేను పరస్త్రీనా !

" అవును వెళ్లుము

" వెళ్లనా

" వెళ్లుము

అప్రక్కన ఒక నెలయేరుంది. అందులోకి దిగింది. అంతర్ధానమైంది. ఆమెచనిపోవునప్పుడు "హా! ఈశ్వరా! ముందు జన్మకైనను పంకజముయొక్క కౌగిటిభాగ్యము దొరుకునుగాక "అనిదేవుని ప్రార్థించింది.

జనస్వామి కోదండరామశాస్త్రి.


## పురుషులు ఉపయోగించు రబ్బరు గొట్టము

ఇదియొక అద్భుతమైన సన్నని గొట్టము. పురుషులుసంయోగకాలమందుపయోగించుటకై ప్రత్యేకముగా సీమలో డాక్టర్లవల్ల తయారుచేయబడినది. స్త్రీల వలన అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటె వేరేదియు ఉపాయము లేదు. ఈసాధనమును ధరించినచో సంతానము కలుగదు. సుఖమును హెచ్చించును. దీనిని అందరు నుపయోగింపవచ్చును. దీనివలన కీడేమియు గలుగదు. ధర 1-కి రూ. 1

పోష్టుఖర్చులు ఒకటిమొదలు 3 గొట్టములకు అణాలు 5. 3 గొట్టములు 2—6—0

## మన్మధ లీల.

ఇది పురుషాంగముయొక్క నరములను దృఢపరచి సంయోగశక్తిని కలుగచేయును. నపుంసకత్వమును పారద్రోలును. దీనిని పురుషులుతప్ప స్త్రీలు ఉపయోగింపకూడదు దీనికిసాటియైన వేరు ఔషధములేదు. బుడ్డి వెల రూ 1

మహారాజ పుస్తకశాల, అరునాచలమొదలివీధి. 18 బీటు, మదరాసు.

1 రూపాయి ముందుగా మనియార్డరు చేయువారికి తపాలా ప్యాకింగు చార్జి లుచితము.

## పురుష ప్రేమ రహస్యములు.

ముఖ్యముగ అందరూ చదువవలసినది.

ఇందు స్త్రీపురుష జాతులును, ఏయే జాతి పురుషుడు యేజాతి స్త్రీకి తగునదియును, స్త్రీని పురుషుడెటు వశపరచుకొనట, శయ్యాసుందిర మర్మములు, సతీపతుల సరస సల్లాపములు కామకళా రహస్యాలు యింకను ఎన్నో స్త్రీపురుషులకు ముఖ్యముగ తెలియవలసిన మర్మవిషయములు ఉన్నవి. అనేక [illegible] దాంపత్య ఫోటో పఠములతోను స్త్రీల కలాస్థాన చక్రముతోగూడిన 230 పేజీలు గల పెద్దపుస్తకము ధర రూ 1 పోష్టు ఖర్చులు అణాలు 7.

కుటుంబని స్వబోధిని:—

కొత్తపద్ధతిలో బట్టలు కత్తిరించి కుట్టుటకు బోధించు దర్జీపుస్తకము 0-10-0 పోష్టుఖర్చు 6 అణాలు

మహారాజ పుస్తకశాల, అరునాచల మొదలివీధి, 18 బీటు, మదరాసు.